# నిస్వార్థం, నిజాయితీ, నిబద్ధతతో పనిచేశా

ఉద్యమకారునికి.. ఉద్యమకారులను కాల్చిన వ్యక్తికి మధ్య ఎన్నికలు



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

- అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశా
- నా గెలుపులో జర్నలిస్టుల సహాయ సహకారాలు మరువలేనివి
- అనేక సంఘాలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నయ్
- ప్రజల ఆశీస్సులతో మళ్లీ గెలుస్తా..
- 'మీట్ ది ప్రెస్'లో ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ 'పశ్చిమ' అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 22: తాను ప్రజా సంక్షేమం కోసం నిస్వార్థం, నిజాయితీ, నిబద్ధతతో పని చేశానని, తెలంగాణ ఉద్యమకారుడికి.. ఉద్యమకారులను కాల్చిన వ్యక్తి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మీట్ ది ప్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ తాను 30 ఏళ్లుగా రాజకీయంలో ఉన్నానని, జీవితంలో అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి వచ్చినట్లు చెప్పారు. జర్నలిస్టుల సలహాలు, సూచనలు తీసుకొని వారి మద్దతుతో ఈ స్థానానికి వచ్చానని, వారి సహకారం మరువలేనిదన్నారు. 2004 ఎన్నికల్లో టీడీపీ మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకున్నప్పుడు విభేదించానని, ఆ రోజు కూడా ప్రెస్ మిత్రులందరూ తనకు సహకారం అందించారని గుర్తు చేసుకున్నారు. ప్రతి ఎన్నికల్లో విస్తృత ప్రచారం కల్పించారని, అప్పుడు నాలుగు పార్టీలకు దీటుగా 59 వేల మెజారిటీ వచ్చిందని, 1200 స్వల్ప మెజార్టీతో ఓడిపోయినట్లు తెలిపారు. కాళోజీ ఆశయ సాధన కోసం, ప్రొఫెసర్ జయశంకర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్‌లో చేరినట్లు వివరించారు. అప్పటి ప్రభుత్వంలో సోదరుడు ప్రణయ్‌భాస్కర్ తెలంగాణ పదాన్ని ఉచ్చరించినప్పుడు అడ్డుకున్నారని గుర్తుచేశారు. 2005లో కేసీఆర్ ప్రత్యేకంగా టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారని, ఆనాటి ఉద్యమనేత ఆహ్వానం మేరకు, అప్పటి పార్లమెంటు సభ్యుడు వినోద్‌కుమార్ సూచన మేరకు పార్టీలో చేరానన్నారు. 2009 టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచి నియోజకవర్గంలోని జర్నలిస్టులు, పార్టీ శ్రేణుల కృషి, ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందినట్లు చెప్పారు. అప్పటి ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంత ఒత్తిడి తీసుకొచ్చినా పార్టీని వీడకుండా ప్రజల ఆకాంక్ష మేరకు రాజీనామా చేసి తిరిగి గెలుపొందానన్నారు. తాను లోకల్‌లోనే ఉంటానని, విదేశాలు, వినోదాలు, విహారయాత్రలకు వెళ్లకుండా, కరోనా కష్ట సమయంలోనూ ప్రజలకు విశేష సేవలు అందించిన ట్లు గుర్తుచేసుకున్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశానని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. అనేక సం ఘాలు తనకు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదాయ్య, కోశాధికారి బోళ్ల అమర్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, టీయూడబ్ల్యూజే(143) జిల్లా అధ్యక్షుడు సుధాకర్, టీయూడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాసాగర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఎన్నికల ఖర్చు సమర్పించాలి

## కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకుడు అమిత్ ప్రతాప్‌సింగ్

వరంగల్, నవంబర్ 22: ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పించాలని కేంద్ర ఎన్నికల వ్యవ పరిశీలకుడు అమిత్ ప్రతాప్‌సింగ్ అన్నారు. తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బుధవారం రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి ఆయన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు స్వయంగా కాకుండా తమ ఏజెంట్ల ద్వారా కూడా ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పించే వెసులుబాటు ఉందన్నారు. తూర్పు బరిలో నిలిచిన 29 మంది అభ్యర్థులు 18, 22, 27 తేదీల్లో ఖర్చు వివరాల రిజిస్టర్లను చూపించాలన్నారు. రెండో దఫా 22న 21 మంది అభ్యర్థులు ఖర్చు వివరాలు చూపించాలని సూచించారు. ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించని అభ్యర్థులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే, రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా బల్దియా కౌన్సిల్ హాల్‌లో తూర్పు నియోజవర్గానికి చెందిన పోస్టల్ బ్యాలెట్లను పరిశీలించారు.

### నేటి నుంచి హోమ్ ఓటింగ్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గురువారం నుంచి మూడు రోజులపాటు హోమ్ ఓటింగ్ నిర్వహించనున్నారు. 23, 24, 25 తేదీల్లో హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటరు ఇంటికి వెళ్లి అక్కడే ఓటు వేయించనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం 80 ఏళ్లు పైబడిన వృద్ధుల ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశం కల్పించింది. తూర్పులో 110 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారికి మూడు రోజుల్లో ఓటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు.



పరిశీలనకు వస్తున్న అమిత్ ప్రతాప్‌సింగ్

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT JANGAON**

O.P.No. 89 of 2023

Between:
Thanduri Lava Kumar Goud ...Petitioner/Petitioner
AND
Thanduri Mounika ...Respondent/Respondent

**NOTICE**

To:
Smt. Thanduri Mounika W/o Lava Kumar Goud, Aged about: 25yrs, Occu: House-Wife, Presently R/at C/o D/o Somaiah Goud, R/o Iyloni Village of Wardhannapet Mandal of Warangal District.

Please take notice in the above O.P., the above named petitioner has filed the above O.P. for Divorce against Respondent. The above O.P. is posted to 01-12-2023 for your appearance before the above said court in person or along with an advocate or otherwise in your absence the above O.P. will be decided Exparte, and proceeds as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/- **P. MAHEEDHAR RAO**
Advocate for Petitioner, Jangaon
Town & District. Cell: 9849143799

# అభివృద్ధి చేశా.. ఆదరించండి

- నియోజకవర్గంలో వ్యవసాయానికి పెద్దపీట వేశా
- డివిజన్‌లో మెరుగైన విద్య, వైద్యం
- హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ మంజూరు
- ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించా
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి అడుగడుగునా నీరాజనాలు



దస్తగిరిపల్లె గ్రామంలో వికలాంగురాలిని ఓటు అభ్యర్థిస్తున్న పెద్ది

నల్లబెల్లి, నవంబర్ 22: నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని దస్తగిరిపల్లె, ముచ్చింపుల, ముచ్చింపులతండా, ధర్మారావుపల్లె, రంగాపురం, రేలకుంట, నందిగామ, లెంకాలపెల్లి, కొండైల్‌పల్లె, నల్లబెల్లిలో పెద్ది బుధవారం మూడో విడుత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. మహిళలు బతుకమ్మలు, బోనాలతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతు బిడ్డగా పుట్టిన తనను అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించడం వల్లే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ చల్లని చూపుతో కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించానన్నారు. ప్రధానంగా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ పాకాల, మాదన్నపేట, రంగాయ చెరువులోకి గోదావరి జలాలు తీసుకొచ్చి సస్యశ్యామలం చేశానన్నారు. విద్య, వైద్యం మెరుగుపడడంతోపాటు కన్నారావుపేటలో 54 ఎకరాల్లో హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్లను మంజూరు చేయించినట్లు వివరించారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. అభివృద్ధిని పట్టించుకోని నాయకులకు తగిన బుద్ధి చెప్పి తనను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఊడుగుల సునీత, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పొన్నం మొగిలి, పాలెపు రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మండల ఎన్నికల ఇన్‌చార్జి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Warangal-1 బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి గుర్రాల జ్యోతి, భర్త: గుర్రాల రమేష్ గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

The existing A.C Sheet roof house with open place property bearing GWMC H.No. 18-3-299/2, admeasuring to an extent of 52.00 Sq.yds equivalent to 43.47 sq.mts situated at Kashikunta, Urus, Warangal City & District within the limits of GWMC Warangal within the jurisdiction of Sub-Registrar, Warangal-Fort, Warangal and within the following boundaries East: H.No. 18-3-299/2/1 of Md. Akram Pasha @ Akram & Md. Yakub Pasha, West: 21'-6" wide Road, North: 30'-0" wide Road, South: H.No. 18-3-299/2/1 of Md. Akram Pasha @ Akram & Md. Yakub Pasha

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-2 Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Jannu Rajitha W/o Jannu Yakaiah Resident of H.No. 14-7-71, Nizampura, Mandibazar by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgage, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The Open plot No.1 admeasuring to an extent of 152.90 Sq.yds equivalent to 127.83 Sq.mts in Sy.No. 486/1 and 486/2 (Old) Corresponding its New No. 486/2/1/1, 486/1/A/1, 486/2/1/2, 486/1/A/2, 486/2/1/3, 486/1/A/3, 486/2/1/4, 486/1/A/4, 485/A/1 and 485/B/1 situated at Sthambampally Village, Khila Warangal mandal (New), (Geesugonda Mandal Old), Warangal Urban District, Within the limits of GWMC, within the Registration District Warangal and it is in the Jurisdiction of the Sub-Registrar, Warangal (Fort). Boundaries East: 60fts wide Road, West: Open plot No. 57, North: Plots of Others, South: Open Plot No.2.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117


## ఆటోనగర్‌ను ఆధునీకరిస్తా..

### ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే నన్నపునేని

పోచమ్మమైదాన్, నవంబర్ 22: వరంగల్ ఆటోనగర్‌లో కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎవరికైతే అడ్డా లేదో ప్రభుత్వ స్థలం కేటాయిస్తానని తూర్పు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఆటోనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆటోనగర్‌లోని షాపులన్నీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆటోనగర్‌లోని కార్మికుల సమస్యలు తనకు తెలుసునని, వారి అభీష్టానికి అనుగుణంగా ప్రణాళిక తయారు చేసి అధునాతన ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆటోనగర్‌లోని 26 సంఘాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఆపద, అభివృద్ధిలో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కన్నయ్య, ప్రధాన కార్యదర్శి రియాజ్, జక్కం ప్రవీణ్, రాజు, సాధిక్, రమేష్, మోసిన్, వేణు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

కాశీబుగ్గ/పోచమ్మమైదాన్: వరంగల్ 18వ డివిజన్ బీఆర్ఎస్ యూత్ నాయకుడు పోలెపాక సందీప్, బంటి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వివిధ పార్టీల నుంచి పలువురు చేరారు. వీరికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే, వైఎస్సార్ టీపీ వరంగల్ తూర్పు ఇన్‌చార్జి జన్ను విల్సన్ రాబర్ట్స్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ చైర్మన్ సరిగొమ్ముల దీన్‌దయాళ్, అధ్యక్షుడు గంధం అరుణ్ జెమ్స్, వైస్ చైర్మన్ ఎంఎస్ రాజు, వస్కుల వినయ్ పాల్గొన్నారు. అలాగే, 12వ డివిజన్ దేశాయిపేటలోని దళిత కాలనీలన్నీ ఎమ్మెల్యే నరేందర్‌కు మద్దతుగా బుధవారం సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు.



వైఎస్సార్ టీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న జన్ను విల్సన్ రాబర్ట్స్

**NOTICE**

On request of Oddi Sandhya Rani, W/o. Oddi Suresh, R/o. Korapalli Village, Jammikunta, it is hereby informed to the general public that Oddi Sandhya Rani had applied for sanction of housing loan to Andhra Pradesh Grameena Vikas Bank in respect of All the under construction residential building being constructed in Open land to an extent of 132 Sq.Yards or 110.36 Sq.Mtrs in Sy.No.5/B of Bheemaram Village, Hasanparthy Mandal, Hanamkonda. Vuppu Nagendramma had alienated the open land admeasuring 437 Sq.Yards or 365.37 Sq.Mtrs covered by Sy.No.5/B of Bheemaram Village, Hasanparthy Mandal, Warangal infavour of Gandhe Madhavi, Kapati Pavani, Thikka Krishnaveni and Kaluri Shobha as legal heir of Vuppu Rajaiah vide document No.3320/2011.

If anybody is having any claim/objection of what so ever nature over Vuppu Nagendramma being the only legal heir to Vuppu Rajaiah and execution of the sale deed by Vuppu Nagendramma infavour of Gandhe Madhavi and others, they may send their objections to the below mentioned address within one week, failing which it will be presumed that there are no objections over All the under construction residential building being constructed in Open land to an extent of 132 Sq.Yards or 110.36 Sq.Mtrs in Sy.No.5/B of Bheemaram Village, Hasanparthy Mandal, Hanamkonda and the bank shall grant the loan to Oddi Sandhya Rani.

Dt: 22-11-2023

Sd/- **P. ARAVIND**, ADVOCATE
H.No: 8-11-180, Warangal.

**పత్రికా ప్రకటన**

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి హనుమకొండ కోర్టు యందు**

ఎస్.ఓ.పి. 06/2023

బిట్వీన్ :
రాచకట్ల కృష్ణ మరియు ఇతరులు ...వాదులు/పిటిషనర్స్
మరియు
1.తహశీలార్, కాజిపేట మండలం,
2. కమీషనర్ - గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్, వరంగల్,
3. జిల్లా కలెక్టర్, హనుమకొండ, తెలంగాణ రాష్ట్రము.
4. మేనేజర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కాజిపేట బ్రాంచి
5. ఎవరికి సంబంధిస్తే వారికి ...ప్రతివాదులు

**నోటీసు**

ఇందుమూలంగా, సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, సదరు పైన పేర్కొన్న రాచకట్ల కృష్ణ మరియు అతని కుటుంబ సభ్యులు తమ కుటుంబ సభ్యురాలైన **కీ.శే. రాచకట్ల పద్మావతి @ గుంటి పద్మావతి** - వారసులుగా గుర్తించి మరియు ప్రతివాది నెం. 4 నుండి రూ. 16,187/-లు పొందుట కొరకు సక్సెషన్ సర్టిఫికేట్ జారీ కొరకు మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి హనుమకొండ కోర్టు యందు సివిల్ దావా ఎస్.ఓ.పి. 06/2023 వేసినారు. పైన తెల్పిన కోర్టు యందు ఇట్టి దావా తేది: 05-12-2023 నాడు వాయిదా కలదు. కావున సదరు రాచకట్ల కృష్ణ మరియు అతని కుటుంబ సభ్యులను **కీ.శే. రాచకట్ల పద్మావతి @ గుంటి పద్మావతి** వారసులుగా గుర్తించడంలో ఎవరికైన ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా కోర్టు ఎదుట తేది:05-12-2023 ఉదయం 10-30 గంటలకు వ్యక్తిగతంగ గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి తమ అభ్యంతరాలను కోర్టుకు వ్రాతపూర్వకంగా తెలుపగలరు. లేనిచో సీనియర్ సివిల్ జడ్జి, హనుమకొండ గారు రాచకట్ల కృష్ణ మరియు అతని కుటుంబసభ్యులను **కీ.శే. రాచకట్ల పద్మావతి @ గుంటి పద్మావతి** వారసులుగా గుర్తించడంలో ఎవరికి ఏలాంటి అభ్యంతరాలు లేవని నిర్ణయించి రాచకట్ల కృష్ణ మరియు అతని కుటుంబ సభ్యులను వారసులుగా గుర్తించి సక్సెషన్ సర్టిఫికేట్ కొరకు తదుపరి తీర్పు ఇవ్వగలరు. ఆ తరువాత ఏవరికి ఏలాంటి ఆక్షేపణలు చెల్లనేరవు. కావున గమనించగలరు.

// కోర్టు వారి అనుమతితో //
వాది తరపు న్యాయవాదులు
**దుబ్బాసి నర్సింగ్, దుబ్బాసి శ్రీచందన**
ఇంటి నెం.25-11-113, బాపూజీనగర్
కాజిపేట, హనుమకొండ, సెల్ నెం.9849867845.